www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
24 మార్చి 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08



ఆడపిల్లలను

## బ్రతకనిద్దాం - చదవనిద్దాం

**గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో శనివారం జిల్లా స్త్రీ సాధికారిత కేంద్రం సమన్వయంతో గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం %--% 1994, యం.టి.పి. యాక్ట్ తదితరాలపై రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, టి.బి. సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లను బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఆడపిల్ల సృష్టికి మూలం కావున భ్రూణ హత్యలను నివారించుటకు క్షేత్ర స్థాయిలో అన్ని శాఖలతో కలసి పని చేద్దామని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ లేదా పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసినవారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం 3సం.ల వరకు జైలు శిక్ష, రూ.10,000 లు జరిమాన విధించబడునని అలాగే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యం.టి.పి.చట్టం క్రింద రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆసుపత్రులే యం.టి.పి. చేయుటకు అర్హులని,వారు అనవసరంగా గర్భస్రావాలు చేసినచో ఈ చట్టం క్రింద శిక్షార్హులవుతారని అన్నారు.ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారి డా. కె.వి. సుధాకర్ రెడ్డి, సి.హెచ్. స్వప్న, జెండర్ స్పెషలిస్ట్, జిల్లా స్త్రీ సాధికారిత కేంద్రం, డి పి హెచ్ ఎం ఓ. శ్రీమతి డోరకమ్మ, డిప్యూటీ డి ఈ ఎం ఓ యస్. వెంకటేశ్వర్లు,టిబి జిల్లా నోడల్ పర్సన్ ప్రతాపరెడ్డి, సి.హెచ్.ఒ, ఏ మధుసూధన్, ప్రభాకర్,రాజేందర్, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్ఎస్ఎన్ ఫార్మా కంపెనీలో ఉద్యోగాలు సాధించిన మైనార్టీ విద్యార్థులు

**జమ్మికుంట, మార్చి23( నినాదం న్యూస్ ):** ఎమ్ ఎస్ ఎన్ ల్యాబరేటరీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు కరీంనగర్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల కార్యాలయం నందు ఉద్యోగ నియామకాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించగా హుజురాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ మైనార్టీ కళాశాల 9 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కాంశెట్టి కుమారస్వామి తెలిపారు..

ఎల్లంపల్లిలో నీళ్లున్నా

# పంటలు ఎండబెడ్తున్న కాంగ్రెస్

- యాసంగికి నీళ్లు ఇస్తమని మభ్యపెట్టి మోసం చేసిండ్లు
- ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలే
- పదేళ్ల కోసం ఒక్క రైతు రోడ్డెక్కని చరిత్ర మాది
- ప్రాజెక్టుల గేట్లు తెరిచి రైతులను ఆదుకోవాలే
- పార్టీ మారేటోళ్లు రైతుల గురించి ఆలోచన చేయాలే
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**రామగిరి(నినాదం న్యూస్):-** ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించకుండా పంటలు ఎండబెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, స్థానిక పాలకులకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని మండలం సూరయ్యపల్లి శివారులో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నీళ్లు తరలించుకుపోతున్నారని, స్థానిక రైతులకు చుక్క నీళ్లు ఇవ్వడం లేదని అప్పటి ప్రభుత్వాన్ని బదానం చేసిన కాంగ్రెస్ నాయకులు, పాలకులు ఈనాడు వాళ్ల ప్రభుత్వంలో నీళ్ల వాటాను ఎందికస్తలేరని ఆయన ప్రశ్నించారు. వర్షాకాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని, స్థానిక నాయకులు తమ నాయకుడు అధికారులతో మాట్లాడాడని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసుకున్నారని అన్నారు. తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు ఆగమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగికి నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లుగానే నీళ్లు రాక పంటలు ఎండిన రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు నీళ్ల కోసం రోడ్డు ఎక్కిన చరిత్ర లేదని, చివరి ఆయకట్టుకు నీళ్లు అందించి పంటలను కాపాడిన చరిత్ర మాదేనని అన్నారు.

## భారత రాష్ట్ర సమితికి స్వర్గం రాజీనామా

**కమలాపూర్ (నినాదం న్యూస్):**
హుజురాబాద్ నియోజకవర్గం ఉప్పల్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గం రవి గారు ఈరోజు భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి తన రాజీనామా లేఖను పంపించినారు. హుజూరాబాద్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ను వీడి భారత రాష్ట్ర సమితిలో చేరిన స్వర్గం రవి గారు ఎలాంటి పదవిని ఆశించకుండా ఆ పార్టీలో కొనసాగినారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన స్వర్గం రవి గారు టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చాలా పని చేసినారు. సేవా దృక్పథం కలిగిన స్వర్గం రవి గారు నియోజకవర్గంలో కష్టకాలంలో ఎంతోమందికి



ఆర్థిక సహాయం అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. రాజకీయాలలో ఏది ఆశించకుండా నిస్వార్ధంగా పనిచేసే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి అత్యంత సన్నిహితుడుగా ఉండి గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకుల నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు సంబంధాలు కలిగిన స్వర్గం రవి గారిని కాంగ్రెస్ పార్టీలో చేరాలని అందరూ కోరుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ్యునిగా పోటీ చేసే అవకాశం వచ్చిన రెండుసార్లు సున్నితంగా తిరస్కరించినారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి స్థానం లేదని కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసినట్లు తెలుస్తుంది. అతి త్వరలోనే నియోజకవర్గంలోని తన అనుచరులను ముఖ్య నాయకులతో సమాలోచన చేసి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

బ్రాహ్మణ సేవా సంఘం

## వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింగిరాల



**కరీంనగర్, మార్చి 23 (నినాదం న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కరీంనగర్ కు చెందిన సింగిరాల వెంకటస్వామి నియమితు లయ్యారు.హైదరాబాద్ కు చెందిన గజ్జెల్లి వెంకన్న రాష్ట్ర అధ్యక్షుడు గా, ఖమ్మం జిల్లాకు చెందిన దేవరకొండ శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా ఏర్పాటైన ఈ కమిటీలో సింగిరాల వెంకటస్వామిని వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈ సంఘం నూతనంగా ఏర్పాటైంది. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఈ సంఘ కార్యకలాపాలు నిర్వహించే ఆలోచనతోనే రాష్ట్ర వ్యాప్తంగా నాయిబ్రాహ్మణ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సేవా సంఘాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు అనుచరుడైన వెంకటస్వామి చొరవతోనే ఈ సంఘం ఏర్పాటైంది.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాయి బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం జరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి తమ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని వెంకటస్వామి అన్నారు.

## విప్లవ యోధుడు భగత్ సింగ్

### మాజీ డివైఎఫ్ఐ నాయకులు ఎం కృపా సాగర్



**మల్కాజిగిరి, మార్చి 23(నినాదం న్యూస్) :** భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి లోని సీపీఎం కార్యాలయంలో శనివారం డివైఎఫ్ఐ సంఘం నాయకులు భాస్కర్, శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపఠానికి పూలమాల వేసి ఘనమైన నివాలులర్పించారు. సీనియర్ నాయకులు, మాజీ యువజన సంఘ జిల్లా నాయకులు కృపాసాగర్ మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసు లోనే బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరే కంగా, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవ యోధు డని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి ఉరికంభం ఎక్కారు. భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురూలను ఒకేసారి ఉరి తీశారు. ఇటువంటి గొప్ప త్యాగ మూర్తుల ఆశయాలను ముందు కు తీసుకు పోవాలని చెప్పారు. నేటి యువత అనేక చెడు అలవాట్లకు బానిసలుగా మారుతున్నారు. దీనం తటికి కారణం ప్రభుత్వ విధానాలే అని తీవ్రంగా విమర్శించారు. యువ తకు తగిన ప్రోత్సాహం, పనులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం జై శ్రీరామ్ ఆపేందుకు సన్నాసులను తయారు చేసుకున్నది. ఆర్ఎస్ఎస్ భావజాలన్నీ మెదఘుకెక్కించి ప్రచారానికి వాడుకుంటున్నది. అందుకే యువజనులు అభ్యుదయ భావాలు కలిగి ఉండటం, కుల మతాలకు అతీతంగా ఉండా లని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు కు ఉపయోగ పడాలని ఆటల్లో, పాట ల్లో రాణించాలని, దీనికి ప్రభుత్వ మే తిగిన చేయూత నివ్వడం అవసర మని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యువజన సంఘ నాయకులు, సీపీఎం పార్టీ మల్కాజిగిరి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు నిరసనగా ర్యాలీ..



**కాప్రా, మార్చి 23(నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా లో బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై ఈ డి, సి బి ఐ, ఇన్కమ్ టాక్స్ తదితర సంస్థల ద్వారా నిర్బంధాలను ఉపయోగించి, అక్రమ అరెస్టులు చేయడానికి నిరసనగా శనివారం సీపీఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె చంద్రశేఖర్, కోమటి రవి, జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసులు సమక్షంలో శనివారం కమలానగర్ పార్టీ ఆఫీసు నుండి ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాలీ, నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా జే చంద్రశేఖర్ ర్యాలీని ప్రారంబించి మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలను పూర్తిగా నిర్వీర్యపరిచి నియంతృత్వం వైపుకి మోడీ సర్కార్ తీసుకెళ్తుందని, దానికి వ్యతిరేకంగా తుదకంటా పోరాడుతామని చెబుతూ ర్యాలీని ప్రారంభించారు. ఈసీఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాల్లో కాప్రా సర్కిల్ కార్యదర్శి జి శ్రీనివాసులు అధ్యక్ష వహించగా పార్టీ కార్యదర్శులకు సభ్యులు కోమటి రవి మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూని చేయబడుతున్నదని, నియంతృత్వాన్ని ప్రయోగిస్తూ పూర్తిగా ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలకు లేకుండా చేస్తున్నారని, ఎంతటి అవినీతిపరుడైన బిజెపిలో చేరితే పునీతుడిగా మరి వాడి పైన ఎటువంటి కేసులు లేకుండా అవుతున్నాయన్నారు. అటు పత్రిక రంగంలో కూడా మోడీ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టినందుకు అనేకమంది సంస్థలను దెబ్బతీశారని చెప్పారు. నేడు ఎలక్ట్రో రల్ బాండ్ల పేరు మీద వేలకోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. ప్రతి పక్షంలో ఉన్న రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారని, ఉన్నత న్యాయస్థానం జోక్యంతో తిరిగి ఆస్థానాన్ని రక్షించుకున్నారని అన్నా రు. ఎన్నికల సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను నాటకీయంగా అరెస్టు చేసి భయానక వాతావరణాన్ని సృష్టించారని చెప్పారు. ఇటువంటి దుర్మార్గాలను మతతత్వ కవచం ధరించి దాడులు చేస్తున్న మోడీ ప్రభు త్వాన్ని గద్దె దించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు అందరూ మోడీ హటావో దేశ్ కు బచావో అని నినాదాలు మారుమోగించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, గణేషు వైవి రావు, గౌసియా, శోభ, చంద్ర శేఖర్ రాఘవరావు, యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, ఆదాము, జే వెంకటేస్ జయ ప్రకాష్, రాజమల్లు సత్యనారాయణ, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమాయత్తం కావాలి

**సీపీ తరుణ్ జోషి ఐపీఎస్‌లి**
**లోక్ సభ ఎన్నికల నోడల్ అధికారులతో**
**సమీక్షా సమావేశంను నిర్వహించిన**
**రాచకొండ కమిషనర్**



**మల్కాజిగిరి, మార్చి 23(నినాదం న్యూస్)** త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శనివారం రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ రాచకొండ నోడల్ అధికారులతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏసిపి నోడల్ అధికారిగా వ్యవహరించాల్సి ఉంటుందని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పార్టీల బహిరంగ సమావేశాలు, ర్యాలీలు వంటి అన్ని అనుమతులను జాగ్రత్తగా జారీ చేయాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ర్యాలీలకు అనుమతించే విషయంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి చట్టాలు, సెక్షన్ల మీద అధికారులు మరియు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో శిక్షణా సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.

రాచకొండ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పార్టీల ఊరేగింపు, ప్రచారం వంటి కార్యక్రమాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిని, వివిధ వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా ఉద్దేశ పూర్వక వ్యాఖ్యలు చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఎలక్షన్స్ సమయంలో సమస్యలను సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైనా ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తమ పరిధిలో ఉన్న పెండింగ్ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు మరియు పోక్సో కేసులను త్వరగా విచారించి దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపిఎస్, ఎస్బి డీసీపీ కరుణాకర్, ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, వివిధ జోన్ల నోడల్ ఏసిపిలు, ఐటి సెల్ ఏసిపి నరేందర్ గౌడ్, ఏసిపి ఎస్బి శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మహిళలకు సముచిత స్థానం

### మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం: కేఎం ప్రతాప్.





**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో మహిళలకు సముచిత స్థానం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్ తెలిపారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కే పి విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కేఎం ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియాలోనే అత్యధిక ఓటర్ల కలిగిన మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి సునీత మహేందర్ రెడ్డికి టికెట్ కేటాయించి మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానాన్ని దక్కించుకుందని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కేపీ విశాల్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. శనివారం తన నివాసంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చెందిన మహిళ కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పేదలకు దగ్గర అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజల్లో తీసుకొచ్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో సఫలీకృతులయ్యారని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పరిపాలన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలతో ఎంతోమంది పేద మధ్య తరగతి కుటుంబాలకు చేయూతనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా ముందుగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల వైద్యరోగ్య బీమా, గృహజ్యోతి పథకంలో భాగంగా అర్హులైన నిరుపేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పార్టీ నిజాయితీని చాటుకున్నారని పేర్కొన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ద్వారా గ్రూప్-1, గ్రూప్-2 లకు గ్రీన్ సిగ్నల్ తో పాటు టీచర్ల పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించి ఉద్యోగ అవకాశాలకు బాటలు వేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో 9 ఏళ్ల పరిపాలనలో పేదలకు దక్కని ఫలాలు కేవలం 100 రోజులు ఎంతోమంది ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలు ప్రభుత్వ ఉద్యోగాలు నిధులు నియామకాలపై స్పష్టత ఇచ్చి అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లడంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేదని, ఈడీ కేసుల తోనే తిరగాల్సిన గత్యంతరం ఏర్పడిందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ తమకు పోటీ కాదని, కేవలం రెండు పార్టీలకే పోటీ ఉంటుందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి సునీత మహేందర్ రెడ్డిని అతి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**కేసముద్రం మార్చి 23 (నినాదం న్యూస్)**
చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చట్టం దృష్టిలో అందరూ సమానమని, చట్టాన్ని ఉల్లంగిస్తే శిక్షలు తప్పవని, ఈరోజు కేసముద్రం మండలం తాల్లపూసపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ జడ్జి చెప్పారు. మోటారు వాహనాల చట్టం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు,ఇన్సూరెన్స్ తీసుకోవాలని హెల్మెట్ తప్పకుండా ధరించాలని అది మీకు మీపైన ఆధారపడిన మీ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పిస్తుందని ఆటోలో వెళ్లినప్పుడు డ్రైవర్ తో పాటు నలుగురు మాత్రమే ప్రయాణించాలని అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని అనుకోని ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ కవరేజ్ రాదని మీరు మీ కుటుంబ సభ్యుల వీధిన పడతారని తెలియజేశారు. పోక్సో చట్టం గురించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆడపిల్లలు మరియు ప్రత్యేకంగా స్త్రీల పైన అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని తెలియని వారి పట్ల ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జడ్జి తెలియజేశారు. మెయింటెనెన్స్ చట్టం గురించి వివరిస్తూ ఈ రోజుల్లో చాలామంది కనిపెంచిన తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తూ వారిని వదిలేస్తున్నారు అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే 125 సిఆర్పిసి క్రింద భరణం కోరే హక్కు ఉంటుందని తెలియజేశారు. ఉచిత న్యాయ సహాయం గురించి జడ్జి వివరిస్తూ ఎవరైనా బాధితులు తమ తమ ఆర్థికలేమి కారణాల వలన న్యాయాన్ని పొందలేక పోయినట్లయితే, న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని కారణంగా న్యాయాన్ని పొందలేకపోయినట్లయితే వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయవాదిని నియమించుకుని న్యాయాన్ని పొందవచ్చు.అదేవిదంగా ప్రి లిటిగేషన్ కేసుల ద్వారా కూడా న్యాయాన్ని పొందే అవకాశం ఉంది. సదస్సు జరుగుతున్నటువంటి సందర్భంలో గ్రామ ప్రజలు తమ గ్రామములో వీధి కుక్కలు మరియు కోతుల బెడద ఎక్కువగా ఉందని వారినుండి గ్రామస్తులను కాపాడే విదంగా చర్య తీసుకోగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు,కేసముద్రం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీధర్,కానిస్టేబుల్స్ సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుల్ నరేందర్ మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## గ్రామ అధికారులు నర్సరీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఎంపీడీవో పెద్ద ఆంజనేయులు..

**పరకాల, మార్చి 23 (నినాదం న్యూస్)**
గ్రామాలలో ఏర్పాటు చేసిన నర్సరీలపై గ్రామ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పరకాలమండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని పైడిపల్లి. లక్ష్మీపురం .గ్రామ పంచాయతీ నర్సరీలను ఏపిఓ ఇందిర కలిసి ఆకస్మిక తనఖీ చేశారు. అనంతరం నర్సరీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నర్సరీలలో ఇప్పటి వరకు మొలకెత్తక ఖాళీ గా ఉన్న బ్యాగులలో గ్రామ ప్రజలకు అవసరమైన మొక్కల నారు తెచ్చి నాటాలని సూచించారు. అలాగే ప్రతి రోజూ ఉదయం సాయంత్రం నీల్లు పట్టించాలని వాచర్ ఎప్పటి కప్పుడు కలుపు మొక్కలు తొలగించాలని వాచర్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు.. ఈ



కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు మారే యోచనలో బీఆర్ఎస్ పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు



**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బి ఆర్ ఎస్ పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తాము టికెట్లు సాధించుకొనుటకు ముందస్తు ప్రణాళికలతో పార్టీలు మారే యువచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ లకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ఆయా డివిజన్ల అధ్యక్షులు కుత్బుల్లాపూర్ యూత్ అధ్యక్షుల బాటలో నడవడానికి సిద్ధమైనట్లు ఊహాగానాలు వస్తున్నాయి. ద్వితీయ శ్రేణి పార్టీ నేతలంతా కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సంసిద్ధమవగా మరికొందరు భారతీయ జనతా పార్టీలో చేరుటకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ నుండి పార్టీ మారుతున్నట్లు పుకార్లు గొప్ప మంటున్నాయి. ఈ విషయంలో పార్టీకి చెందిన కొందరు వాస్తవమేనని ఒప్పుకుంటుండగా మరికొందరు అవి పుకార్లు మాత్రమేనని తమ నేతలు ఏ పరిస్థితులలో పార్టీ మారే యోచనలో లేనట్లు వాదిస్తున్నారు. రాజకీయ ఎత్తుగడలు ఇలా ఉంటుండగా జంట సర్కిల్ లకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు పార్టీలు మారకముందే ద్వితీయ శ్రేణి నేతలు ముందుగా వారికి నచ్చిన ఇతర పార్టీలో చేరితే రానున్న ఎన్నికల్లో తగిన గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడి బాటలోనే దుండిగల్ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు పార్టీ మారుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

ఏదేమైనాప్పటికీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గులాబీ తమ్ముళ్లు తమ గూడును వదిలి ఇతర పార్టీలలో చేరడం ఖాయమని పలువురు చర్చించుకుంటున్నారు. పార్టీ మారితే తప్ప తమకు రానున్న కాలంలో రాజకీయ భవిష్యత్తు ఉండదని సంకల్పంతో ద్వితీయ శ్రేణి నేతలందరూ ముందుచూపుతో పార్టీ మారడానికి ముందుకు వస్తున్నట్లు సమాచారం ప్రజల్లో విస్తృతంగా వ్యాపించింది. అతి త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న విపత్కర పరిస్థితులలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నేతలంతా హస్తం గూటికి లేదా కమలం పార్టీకి చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేయడంతో బి ఆర్ ఎస్ పార్టీ పరిస్థితి నియోజకవర్గ ప్రజల్లో చర్చి నియంత్రమైంది.

## కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి



**కరీంనగర్, మార్చి 23 (నినాదం న్యూస్)**
2014లో తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ చాలా గడ్డు కాలము ఎదుర్కొన్నది.. అప్పుడు జెండా పట్టేవాడు ,మోసేవాడు ఓన్లీ కార్యకర్తలే నాయకులం దరూ తెరాస లో వెళ్లిపోయారు. గత పది సంవత్సరాలలో ఎన్నో నిర్బంధాలు ఎన్నో అక్రమ అరెస్టులు ,ఎన్నో అక్రమ కేసులు నమోదయ్యాయి అధికార పార్టీ దౌర్జన్యాలు , బెదిరింపులకు గురిచేసిన భయపడకుండా ఎత్తిన జెండా దించకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ అధికారం లో రావడం కోసం ఎన్నో త్యాగాలు చేశారు కార్యకర్తలు పార్టీ కష్ట కాలంలో పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ధర్నాలు, రాస్తా రోకోలు నడిపించిన కార్యకర్తల కష్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, బీసీ ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మర్చిపోకుండా సముచిత స్థానం ఇవ్వాలని వారి వారి కష్టానికి అర్హతలను బట్టీ తగిన నామినేటెడ్ పోస్టులను కరుడ గట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను భర్తీ చేయాలని వారికే ఇవ్వలని ఇతర పార్టీల నుండి వచ్చిన వారు సీనియర్ నాయకులు మాజీ నాయకులు అని రాసుకుంటున్నారు భు కబ్జా దారులను దొంగలను పార్టీ లో చేర్చుకోవద్ధని ఫిరాయింపుదారులకు ఎలాంటి నామినేటెడ్ పోస్టులు కానీ పార్టీ పదవులు ఇవ్వవద్దని మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అమీర్ , ఇమ్రాన్, రోడ్ల సతీష్, వసీం, పోరండ్ల రమేష్,దన్నా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన



**పరకాల, మార్చి 23 (నినాదం న్యూస్)**
నడి కూడ మండలం నర్సక్కపల్లె గ్రామంలోని అంబేద్కర్ కాలనీ 2వ అంగన్వాడి సెంటర్ నందు సిడిపిఓ ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్ సుప్రియ ఆధ్వర్యంలో పోషణ మాస అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది దానిలో భాగంగా పోషణ పక్వాడ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం అంగన్వాడీ టీచర్ సుప్రియ గర్భవతులకు శ్రీమంతాలు, ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. గర్భవతులకు, బాలింతలకు పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సుప్రియ మాట్లాడుతూ రక్తహీనత కొరకు ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో కూరగాయలు ఆకుకూరలు క్యారెట్ బీట్రూట్ పాలు కోడిగుడ్లు తీసుకోవాలని వివరించడం జరిగింది. చిరుధాన్యాల గురించి కొర్రలు సామలు ఊదలు అండ్ కొర్రలు రాగులు జొన్నలు దీంట్లో లభించే పోషకాల గురించి వివరించారు.పెరటి తోటల పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుప్రియ ఆయా జన్ను వనజ ఆశా వర్కర్ కొడపాక కోమల బాలింతలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## 6 కిలోల గంజాయి పట్టివేత



**మహేశ్వరం, మార్చి 23 (నినాదం న్యూస్):** ఎన్నికల కోడ్ సందర్భముగా కె.ఏ.బి శాస్త్రి, డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హైదరాబాద్ జిల్లా, అనిల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హైదరాబాద్ జిల్లా ఆదేశాల మేరకు సిహెచ్ విజయ్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి హైదరాబాద్ సూచనల మేరకు చార్మినార్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది సిటీ కళాశాలలో ఆవరణలో పీట్ల బురుజు నుండి ముస్లిం జంగ్ పూల్ వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేపట్టారు. శనివారం ఒక వ్యక్తి ట్రావెల్ బ్యాగులో 6కిలోల గంజాయిని ఒరిస్సాలోని బరంపురం నుండి హైదరాబాదులోని దూల్ పేట్ ప్రాంతానికి ట్రాన్స్ఫర్ట్ చేస్తూ పట్టుబడ్డాడని చార్మినార్ ఎక్సైజ్ సిఐ జి. శ్రీనివాసరావు తెలిపారు. గంజాయిని బరంపురంలో రూ.10 వేలకు 1 కిలో చొప్పున కొని దూల్ పేట్ ప్రాంతంలో 15 వేలకు కిలో చొప్పున అమ్మడానికి తాను తీసుకొచ్చాను అని ఈ వ్యక్తి విచారణలో తెలిపారు. ఈ సందర్భంగా చార్మినార్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అక్రమంగా గంజాయిని రవాణాచేయడం, కలిగి ఉండడం, సరఫరా చేయడం, అమ్మడం ఎన్‌డిపిఎస్ యాక్ట్-1985 ప్రకారం నేరమని దీనికి అనుగుణంగా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఎండీ. సలీమ్, ఎక్సైజ్ ఎస్సై చార్మినార్ కె.శ్వేత కుమారి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హుక్కా సెంటర్ పై ఎస్ఓటి దాడి

**శేరిలింగంపల్లి మాదాపూర్ నినాదం న్యూస్:** నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫర్గెట్ మీ నాట్ కేఫ్ అనే పేరు మీద హుక్కా సెంటర్ నడుపుతున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ ను అరెస్ట్ చేశారు మాదాపూర్ ఎస్ ఓటీ పోలీసులు. సైబరాబాద్ ఎస్ ఓటీ బృందం మాదా పూర్‌లోని దుర్గంచెరువు ప్రాంతంలో నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుపుతున్న ఫర్గెట్ మీ నాట్ కేఫ్ హుక్కా సెంటర్‌పై సైబరాబాద్ మాదా పూర్ టీమ్ శుక్రవారం రాత్రి దాడిచేసింది. హుక్కా సెంటర్ యజమాని అభినవ్ రెడ్డితో పాటు మరో నలుగురిపై కేసు నమోదుచేసిన పోలీసులు విచారిస్తున్నారు. మరో యజమాని తొట్టి ఆజం పరారీలో ఉన్నారు. ఫర్గెట్ మీ నాట్ హుక్కా సెంటర్‌ను సీజ్ చేయడంతో పాటుగా 52 పైపులు, 13 హుక్కా ఫ్లేవర్లు, 4 హుక్కా ఫ్లేవర్ ప్యాకెట్లు, 10 హుక్కా పాట్స్, 3 మొబైల్ ఫోన్లు సీజ్ చేశారు.




# ఆక్రమణలు మీరు చేసి.. ఆరోపణలు మాపైనా..!

**ప్రభుత్వ స్థలాలు వాళ్ళు అక్రమిస్తూ నాపై బురద జల్లుతున్నారు: ఎంపీపీ భర్త జక్కుల రమేష్**





**భీమదేవరపల్లి మార్చి 23 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సంఘం ఉన్న స్థల వివాదం మరో స్థాయికి చేరింది. గ్రామ పంచాయతీ స్థలంలో గల పాల సంఘం మరోచోటుకు మారిస్తే ఇక్కడ నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ పంచాయతీ సరిపోతుందని ఎంపీపీ భర్త జక్కుల రమేష్ యాదవ్ అన్నారు. ఈ అంశంలో తనపై ఆరోపణలు రావడంతో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ స్థలం గ్రామ పంచాయతీకి చెందుతుందని ప్రస్తుతం నూతన గ్రామపంచా యతీ నిర్మాణం కోసం బోరుబావి వేస్తుంటే సంగ ఐలయ్య అనే వ్యక్తి అడ్డుకుంటున్నాడని అన్నారు.

గతంలో పాల సంఘం అధ్య క్షుడిగా ఉన్న సంగ ఐలయ్య తాము ఎంపీపీగా అధికారంలోకి రాగానే బంజరు భూమి అక్రమించారని ఆరోపించడం సరికాదన్నారు. తాను ఎలాంటి ఆక్రమణలు చేయలేదని, నా ఇంటి పక్కనే బంజరు భూమి ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీ పక్కనే తన ఇల్లు ఉందని ఇక్కడ బంజరుదొడ్డి స్థలం లేదన్నారు.

కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐలయ్య ప్రభుత్వ స్థలం ఆక్రమించిన భూమిలో బీరన్న గుడి నిర్మాణం చేపట్టాలని తనతోపాటు కొందరు గ్రామ గ్రామపెద్దలు నిర్ణయించారని అన్నారు. అది దృష్టిలో పెట్టుకుని తనపై ఎలాగైనా బురదజల్లాలని చూస్తున్నాడని అన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలే తప్ప స్వార్ధ పూరితంగా ఆలోచించి ప్రతిదీ వివాదాస్పదం చేయవద్దని హితవు పలికారు.

# మతోన్మాదులను ఓడించడమే
# భగత్‌సింగ్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** త్వరలో జరగ నున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదులను ఓడించడమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93 వ వర్ధంతి సందర్భంగా నేడు జగద్గిరి గుట్ట, భగత్ సింగ్ మార్గ్, లెనిన్‌నగర్‌లలో వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శి వెంకటేష్ తో కలిసి హాజరై పూలమాలలు వేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ 93 సంవత్సరాల క్రితమే మతం మనుషుల మధ్య విభేదాలను సృష్టించిందని, ఒక ప్రాంతం మరో ప్రాంతం పై,ఒక కులం మరో కులం పై ,ఒక మతం మరో మతం పై,ఒక వ్యక్తి మరో వ్యక్తి పై దాడి చెయ్యనటువంటి సమసమాజ నిర్మాణం సోషలిస్టు వ్యవస్థతోనే సాధ్యమని చెప్పి,సమాజంలో అసమానతలను పెట్టుబడిదారీ వర్గ సృష్టేనని,అసమానతలు లేని సమాజం సృష్టించాలని ఆనాడే ప్రజలకు పిలుపునిచ్చారు. తన ఉరిశిక్ష రద్దు చేసుకునే వీలు ఉన్నప్పటికీ, క్షమాభిక్ష అడగటం సిగ్గుచేటని తన తండ్రితో చెప్పి భారత దేశ మాతృమూర్తి కోసం ప్రాణత్యాగం చేసిన మహాను భావుడు భగత్ సింగ్ అన్నారు. అలాంటి వారి ఆశయాలను పక్కనపెట్టి క్షమాభిక్ష అడిగి బయటకు వచ్చిన సావర్కర్ ను వీర్ అంటూ నేటి బీజేపీ పాలకులు వారి వర్ధంతి జన్మదినాలు చెయ్యడం సిగ్గుచేటని అన్నారు. ప్రజలకు నిజమైన దేశభక్తులు ఎవరో తెలుసునని కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం భగత్ సింగ్ చరిత్రను తొలగించడం అంటే అసలైన ఉద్యమకారుల త్యాగా లను చేరిపీ పిరికి వారి త్యాగాలను ప్రజలకు చెప్పడమేనని ఎద్దేవా చేశారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే మొత్తం చరిత్రను తిరగరాస్తారని అలా జరగకుండా ఉండాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టాల్సిందేనని అన్నారు. తెలంగాణ చరిత్రను కూడా రజాకర్ సినిమా పేరుతో అసలైన పోరాటాన్ని పక్కనపెట్టి ముస్లిం హిందు ఘర్షణలుగా చిత్రీకరిం చి తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరించడం బీజేపీ విధానాల్లో భాగమేనని వివరించారు. మతాల పేరుతో ప్రజల మధ్య మత విద్వేషం సృష్టించేవారే ప్రజల అసలు శత్రువని వారితో ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కోశాధికారి సదానంద, ఏఐటీ యూసీ అధ్యక్ష,కార్యదర్శి హరినాథ్, శ్రీనివాస్,మునిసిపల్ అధ్య క్షుడు రాములు,కార్యవర్గ సభ్యులు సహదేవరెడ్డి, యువజన నాయకులు బాబు, సీపీఐ నాయకులు సామెల్, రవి,సాయిలు, యాదగిరి, ప్రభాకర్,ఇమామ్,ఆశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఎంపీ టికెట్ ఇవ్వాలని
# మాజీ హెూంమంత్రిని కోరిన మాజీ చైర్పర్సన్ అనిత నాయక్




**మహేశ్వరం, మార్చి 23 (నినాదం న్యూస్):** హైదరాబాద్ లోక్ సభ స్థానం బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలని ఉందన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఆంగోత్ అనిత నాయక్ శనివారం తెలంగాణ రాష్ట్ర మాజీ హెూం మంత్రి మహమ్మద్ అలీ ని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి తమ విషయంలో హై కమాండ్ తుది నిర్ణయం తీసుకుంటుందన్న మాజీ మంత్రి అన్నారు. తమ హైకమాండ్ ఆదేశిస్తే హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనిత నాయక్ తెలిపారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా, గత 10 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నానని చెప్పారు. టికెట్ అడిగే హక్కు అందరికీ ఉంటుందని స్థానికుడైన తనకు హైదరాబాద్ ఎంపీ టికెట్ ఇస్తే పోటీ చేస్తానని అన్నారు హైదరాబాద్ నుంచి పోటీ చేయాలని తన ఆలోచనను రాష్ట్ర మాజీ హెూం మంత్రి నాయకత్వంతో పాటు మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ నాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్లాలని చెప్పారు. తను పోటీ చేసే విషయంలో హైకమాండ్ తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.

# జల్పల్లిలో డ్రయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

**కౌన్సిలర్ బుడుమాల యాదగిరి**



**మహేశ్వరం, మార్చి 23 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపల్ పరిధిలోని జల్ పల్లి గ్రామంలో జామా మసీదు నుండి వంద మీటర్ల దూరం వరకు హెచ్.ఎం.డి.ఏ.నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమైనట్లు 16వ వార్డు కౌన్సిలర్ బుడుమాల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభత్వం జల్పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. మున్సిపల్ లోని అనేక కాలనీలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, ఇంటింటికీ తాగునీరు, సీసీ, బీటీ రోడ్లు వేయడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ షేక్ జహంగీర్, నాయకులు వై.సుదర్శన్, చింతకింది నవీన్ కుమార్, కే.వెంకటేష్, వై. నర్సింహా అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జటావత్ గోర్య నాయక్‌కు కన్నీటి వీడ్కోలు



**మహేశ్వరం, మార్చి 23 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన గిరిజన నాయకుడు జటావత్ గోర్య నాయక్ (72) కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, మాజీ వార్డు సభ్యులు రామావత్ పత్యా, రామావత్ దశరథ్ నాయక్, జటావత్ నంద నాయక్ లు కుటుంబ సభ్యులకు మేమున్నామని రామావత్ తులసి రామ్ నాయక్ భరోసా కల్పిస్తూ రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించరు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో స్నేహభావం - సారిక చిన రామయ్య



**మునగాల,మార్చి23 (నినాదం న్యూస్):** క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని రేపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్ సారిక చిన రామయ్య అన్నారు. మునగాల మండల పరిధిలోని రేపాల లక్ష్మీనర సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రేపాలలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం చినరామయ్య మాట్లాడుతూ.... క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మేకల రామారావు,పల్లి సైదిరెడ్డి, రావులపెంట సతీష్, సోమపంగు సాయిరాం,చిట్యాల నాగిరెడ్డి, మెరుగు లక్ష్మణ్, రావుల కొండలు, బత్తుల నవీన్, సాజన్ రెడ్డి,ఠాగూర్,కందిబండ హరీష్ పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి ఆధునిక విజ్ఞానం



**మల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** చరిత్ర, సాంస్కృతిక విజ్ఞాన వికాసం లో భాగంగా మెట్ పల్లి వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం పురాతన శైలి శిల్ప నిర్మాణం కలిగిన మల్లాపూర్ మండలంలోని వాల్గొండ శ్రీ రామ లింగేశ్వర ఆలయంను, తృతీయ సంవత్సర విద్యార్థులు సందర్శించారు. తెలుగు, చరిత్ర విషయం బోధనలో భాగంగా విద్యార్థులకు పరిశీలన అంశాలు గా తీసుకున్నారు. త్రికుటేశ్వర ఆలయ నిర్మాణంను శ్రీరాముడు లింగాన్ని ఏర్పరచుకొని వానవాస సమయంలో పూజలు నిర్వహించిన విషయాలను తెలుసుకున్నటు తెలిపారు. ఈ సందర్శనలో కళాశాల ప్రిన్సిపాల్ కోలు రవి, అధ్యాపకులు అల్లాడి సత్యనారాయణ, అరిగేల లింగమూర్తి, విద్యార్థులు ఉన్నారు.

# వివాహితను అతి దారుణంగా గొంతు కోసి హత్య



**ఆర్మూర్, మార్చ్ 23(నినాదం న్యూస్):** మున్సిపల్ పరిధి లోని సంతోష్ నగర్ లో గుర్తు తెలియని దుండగులు శనివారం వివాహిత మహిళల గొంతు కోసి హత్య చేశారు. స్థానికుల వివరాల ప్రకారం వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లాస్యకు ఆర్మూర్ పట్టణానికి చెందిన రాకేష్ తో 4 సంవత్సరాల క్రితం వివాహమైంది. మృతురాలి భర్త రాకేష్, బ్రతుకుతెరువు కోసం గల్ఫ్ దేశానికీ వెళ్లారని తెలిపారు. అత్త చిన్నుబాయితో స్థానికంగా కలిసి నివాసం ఉంటుంది వీరికి ఆరు నెలల పాప ఉంది. శనివారం మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి ఆమె గొంతు కోసి హత్య చెసి పరారయ్యాడు.స్థానికుల ధ్వారవిషయం తెలుసుకున్న పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్, పోలీసు బలగాలతో సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సి ఐ రవి కుమార్, తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన వైస్ ఎంపిపి



**మునగాల,మార్చి23(నినాదం న్యూస్):** కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అదేశాల మేరకు మునగాల మండల కేంద్రానికి చెందిన రాయల శేషయ్య కి రూ.25వేల విలువగల సీఎం సహాయ నిది చెక్కుని వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు లు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం సహాయ నిది అనేది రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల మంది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని,ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని తెలిపారు.

# కొక్కిరేణిలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



**మునగాల,మార్చి23 (నినాదం న్యూస్):** భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి 23 ఏళ్ల వయసులోనే ఉరిశిక్షకు గురైన అమరవీరుడు భగత్ సింగ్ అని, భగత్ సింగ్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు. అన్నారు. శనివారం మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో భగత్ సింగ్ 93 వ వర్ధంతి ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ... విప్లవం వర్ధిల్లాలి అన్న నినాదంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన భగత్ సింగ్, తాను మరణిస్తే వేలమంది భగత్ సింగ్ లు పుట్టుకొస్తారన్న ధైర్యశాలి అని కొనియాడారు.ఎందరో స్వాతంత్ర సమరయోధుల బలిదానం ఫలితంగా మనం స్వేచ్ఛ స్వాతంత్రాలను అనుభవిస్తున్నామన్నారు.అనంతరం భగత్ సింగ్ అమర్ రహే అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ కార్యదర్శి రావులపెంట వెంకన్న,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమనల్లా కనెక్షన్లను తీసివేసి, నీటి సమస్యను పరిష్కరించాలి



**మునగాల,మార్చి 23 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేసిన నల్లా కనెక్షన్లలను తీసివేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి చెందిన వేమూరు సత్యనారాయణ మునగాల ఎంపీడీవో కె. రమేష్ దీన్ దయాళ్ కు శనివారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేమూరి మాట్లాడుతూ నరసింహపురంలో ప్రస్తుతం నీటికి ఇబ్బంది ఉన్న కారణంగా ఓవర్ హెడ్ ట్యాంక్ కు వెళ్లే మెయిన్ పైప్ లైన్ కి ఏర్పాటుచేసిన అక్రమ నల్ల కలెక్షన్లు వల్ల నీరు వృధాగా పోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో గతంతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న బోర్లు సగానికి పడిపోయిన సందర్భం... ఇక మునుముందు ఇంకా నీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున నూతన బోరు మోటారు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

# గ్రామ పంచాయతీ స్థలంలోనే పాల ఉత్పత్తి సంఘం

**-అక్కడనుండి మరోచోటుకు పాల సంఘం తరలించాలి**
**-అప్పుడే గ్రామపంచాయతీ భవనానికి రూపం**
**-ప్రభుత్వ స్థలాలు వాళ్ళు అక్రమిస్తూ నాపై బురద జల్లుతున్నారు**
**-ఎంపీపీ భర్త జక్కుల రమేష్**



**భీమదేవరపల్లి మార్చి 23(నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సంఘం ఉన్న స్థల వివాదం మరో స్థాయికి చేరింది. గ్రామ పంచాయతీ స్టలంలో గల పాల సంఘం మరోచోటుకు మారిస్తే ఇక్కడ నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ పంచాయతీ సరిపోతుందని ఎంపీపీ భర్త జక్కుల రమేష్ యాదవ్ అన్నారు. ఈ అంశంలో తనపై ఆరోపణలు రావడంతో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ స్థలం గ్రామ పంచాయతీకి చెందుతుందని ప్రస్తుతం నూతన గ్రామపంచాయతీ నిర్మాణం కోసం బోరుబావి వేస్తుంటే సంగ ఐలయ్య అనే వ్యక్తి అడ్డుకుంటున్నాడని అన్నారు. గతంలో పాల సంఘం అధ్యక్షుడిగా ఉన్న సంగ ఐలయ్య తాము ఎంపీపీగా అధికారంలోకి రాగానే బంజరు భూమి అక్రమించారని ఆరోపించడం సరికాదన్నారు. తాను ఎలాంటి ఆక్రమణలు చేయలేదని, నా ఇంటి పక్కనే బంజరు భూమి ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీ పక్కనే తన ఇల్లు ఉందని ఇక్కడ బంజరుదొడ్డి స్థలం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐలయ్య ప్రభుత్వ స్థలం ఆక్రమించిన భూమిలో బీరన్న గుడి నిర్మాణం చేపట్టాలని తనతోపాటు కొందరు గ్రామ గ్రామపెద్దలు నిర్ణయించారని అన్నారు. అది దృష్టిలో పెట్టుకుని తనపై ఎలాగైనా బురదజల్లాలని చూస్తున్నాడని అన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలే తప్ప స్వార్ధ పూరితంగా ఆలోచించి ప్రతిదీ వివాదాస్పదం చేయవద్దని హితవు పలికారు

# ములుకనూరు ప్రజా గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

**భీమదేవరపల్లి మార్చి23 (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు ప్రజా గ్రంథాలయం యువత ఉద్యోగ పోటీ పరీక్షల సాధనకు కేంద్రంగా మారింది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేందుకు గ్రంధాలయం అడ్డాగా పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు. ప్రజా గ్రంథాలయం విద్యార్థులు, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని



భావించిన దాతలు పుస్తకాలు అందిస్తున్నారు. శనివారం ములుకనూరు ఉప విద్యుత్ కేంద్రం అసిస్టెంట్ ఇంజినీర్ లక్ష్మణ్ నాయక్ దంపతులు పరీక్షల సాధనకు అవసమయ్యే పుస్తకాలు గ్రంథాలయం కమిటీ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా వారిని విద్యార్థులు, కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు దేగల సారయ్య, డా. ఎదులపురం తిరుపతి, వీరేశం, మాజీ సర్పంచ్ కొమురయ్య, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లర్నింగ్ అల్లరి థీమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మా సీన్స్

**-అని అంశంపై వర్క్ షాప్**

**అల్వాల్, మార్చి (నినాదం న్యూస్):** ఎంఎల్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని ఎలక్ట్రిల్ ఎలక్ట్రానిక్స్. ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో లర్నింగ్ ఆల్గరితమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మాశిన్స్ అనే అంశం పై వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌లు వి, జోషి మనోహర్ హెచ్ ఓ డి ఈ ఈ ఈ డిపార్ట్‌మెంట్స్ . రాహెల్ ఆన్ జాన్సన్. , ప్రెసిడెన్సీ యూనివర్సిటీ, బెంగుళూరు నుండి రీసెర్చ్



అసోసియేట్. తెలంగాణ లోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి పాల్గొనేవారు. ఈ వర్క్‌షాప్‌కు పాల్గొన్నారు. ఎలక్ట్రికల్ మెషీన్ల వేగాన్ని నియంత్రించడానికి పైథాన్ ద్వారా మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఎలా వర్తింపజేయాలో నేర్చుకున్నారు. కళాశాల ఛైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ప్రిన్సి పాల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ప్రారం భోత్సవ కార్యక్రమానికి వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. దిలీప్ కుమార్, ప్రొఫెసర్ ఎ. సుధాకర్, విభాగాధిపతి, ఇఇఇ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొని విజయంతము చేసినందుకు కాలేజ్ అభినందనలు తెలిపారు

# మునగాల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

**మునగాల,మార్చి 23(నినాదం న్యూస్):**
మునగాల మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె రామిరెడ్డి(75)శనివారం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టు తుండడంతో నాణ్యత ప్రమాణాలు పరిశీలిస్తూ.... తగు సూచనలు సలహాలు ఇస్తూ... తిరుగు ప్రయా ణంలో తన ఇంటికి సొంత ట్రాక్టర్ లో స్వయంగా డ్రైవ్ చేస్తూ ఇంటికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో బీపీ డౌన్ అయ్యి... అకస్మాత్తుగా కింద పడగా అతని మీద నుంచి ట్రాక్టర్



వెళ్ళిందనీ...హుటాహుటిన గమనించిన స్థానికులు వెంటనే రామిరెడ్డిని వైద్య చికిత్స నిమిత్తం కోదాడకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్య సహాయం కోసం హైదరాబాద్ తరలించిన ప్రయోజనం లేకపోయింది. మృతుడు రాంరెడ్డి దీర్ఘకాలిక, కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని నారాయణగులం గ్రామ శాఖ అధ్యక్షులు సారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పల్లె రామిరెడ్డి మృతి పట్ల స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, కొలిశెట్టి బుచ్చి పాపయ్య,జె.వి,ఎలక నరేందర్ రెడ్డి సానుభూతిని వ్యక్తం చేశారు.

# తెలంగాణ అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం



**మహేశ్వరం, మార్చి 23 (నినాదం న్యూస్):**
అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు స్థానిక సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని జుబ్లీహిల్స్లోని ఆయన నివాసంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింతపారిజాత నర్సింహారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బోకేను అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బాలింగని జంగయ్య, పన్నాల రాజేందర్ రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ సుక్ దేవ్ రాజుకుల వర్ధంతి



**ఆల్వాల్, మార్చి 23(నినాదం న్యూస్):**
దేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రాణాలు సైతం తృణప్రాయంగా అర్పించి ఉరికంబా ని కూడా ఇన్కలాబ్ జిందాబాద్ అంటూ అని గర్జించి విప్లవ వీరులు భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్గురుల వర్ధంతి సందర్భంగా తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజ్గరి జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్, విష్ణుమూర్తి ,ప్రభు నాథ్ ,బి సుధాకర్, నాయక్ ,మొదలగు వారు పాల్గొని అమరవీరులకు ఘన నివాళులర్పించారు

# డివిజన్లోని కాలనీలన్నీ అభివృద్ధి చేస్తా

**-కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్ మార్చి23( నినాదం న్యూస్)** అల్వాల్. లోని పతి కాలనీకి అభివృద్ధి కృషి చేస్తానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్లోని వెంకటరమణ కాలనీ లో కాలనీవాసుల తో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు అడిగితే చెప్పుకున్నారు. ముఖ్యంగా కాలనీలలో రోడ్లు మురికి కాలువలు అభివృద్ధి కృషి చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్కు విన్నవించుకున్నారు. కార్పొరేటర్ వెంటనే స్పందిస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, సందీప్ ,అరుణ్, అరుణ్, సంజీవరెడ్డి, నరేందర్, రాకేష్, కాలనీవాసులు కిషోర్, సుధాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**-బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
**-జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి**



**జమ్మికుంట, మార్చి 23 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలో ని మానేరు పరివాహక ప్రాంతం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే మండలంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు. జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం నుండి ఎలాంటి అనుమతి లేకుండా గరిగంటి అశోక్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. అలాగే కరీంనగర్ సీపీ ఆదేశాల మేరకు మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం అమ్ముతున్న పలువురిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ చట్ట వ్యతిరేక పనులు చేసిన సహించేది లేదని ఎవరైనా అలాంటి పనులు చేస్తే ఇకపై మానుకొని జీవించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే గతంలో ఉన్న కేసులను పరిశీలించి వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

**-మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్**
**త్రాగునీటి ట్యాంకులను పరిశీలించిన కమిషనర్**



**సుల్తానాబాద్, మార్చ్ 23 (నినాదం న్యూస్):**
వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటిఎద్దడి రాకుం డా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మున్సి పల్ కమి షనర్ కట్ల వేణుమాధవ్ స్పష్టం చేశా రు.ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అశోక్ నగర్ గట్టేపల్లి రోడ్డు లో గల మం చినీ టి బావిని,బాలికల ఉన్నత పాఠశాల జూని య ర్ కళాశాల,ఆర్ అండ్ బి లో గల మంచి నీ టి ట్యాంకులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో మున్సిపల్ ప్రజల కు త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చే పట్టామని,పైప్ లైన్ లీకేజీ లు ఏర్పడితే వెంటనే మరమ్మతులుచేపడుతున్నామని అన్నారు. అ లాగే త్రాగునీరు ట్యాంకు ద్వారా ఎన్ని కాలనీ ల కు నీరు సరఫరాజరుగుతుందని తెలుసుకున్నా రు.ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రప రుస్తూ స్వచ్ఛమైన త్రాగు నీరును అందించే దిశ గా చర్యలు చేపట్టామని తెలిపారు.అనంతరం గ ట్టెపల్లి మానేరువాగు,అశోక్ నగర్ ఓ హెచ్ ఎస్ ఆర్ బావిని సందర్శించి మంచినీటి సరఫరాను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో పి హెచ్ ఓ ఎ స్సీ శ్రీనివాస్రావు ఈ ఈ పిహెచ్ సంపత్ రావు మి షన్ భగీరథ ఏ ఈ సంపత్ మున్సిపల్ ఏ ఈ స తీష్ పలువురు పాల్గొన్నారు.అలాగే మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ భాస్కరాచారి తో కలసి వార్డ్ ఆఫీసర్లకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో తమకు కేటాయించిన వార్డులలో ఎలాంటి మంచినీటి సమస్యలు ఉన్న రోజు వా రీగా పరిశీలించి తెలుపాలని అన్నారు.

# నర్సరీ మొక్కల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**సుల్తానాబాద్, మార్చి 23(నినాదం న్యూస్):**
నర్సరీలోని ప్రతి మొక్క సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిప ల్ చైర్ పర్సన్ గాజుల ల క్ష్మి రాజమల్లు మున్సిపల్ సిబ్బందికి సూచించా రు.ఈ మేరకు శు క్రవారం మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీ లోగల నర్సరీని కౌన్సిలర్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా చైర్ ప ర్సన్ మాట్లాడుతూ రానున్నవర్షాకాలంనేపథ్యం లో హరితహారం పకడ్బందీగా నిర్వహించేందు కు నర్సరీలోని ప్రతి మొక్క సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.అలాగే నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించి ప్రస్తుతం వే సవికాలం మొక్కలకు ప్రతిరోజు నీరుపోసి సంర క్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్య క్ర మంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు స మత కృష్ణ,కౌన్సిలర్లు కూకట్ల గోపి,చింతల సునీ త రాజు,దున్నపోతుల రాజయ్య,నిషాద్ రఫీక్ నర్సరీ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 28న ఇసుక వేలం

**మంథని మార్చి 23 (నినాదం న్యూస్):**
ఈ నెల 28న ఇసుక వేలం ఉందని మంథని తహసీల్దార్ రాజయ్య శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 28న మంథని పట్టణం రెవెన్యూ కార్యాలయంలో ఉదయం 11:30 కు అధికారుల సమక్షంలో ఇసుక వేలం బహిరంగంగా ఉంటుందని, ఆసక్తి గలవారు 5000 ధరావస్తు సొమ్ము జమచేసి పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న తీసుక లారీలను సీజ్ చేసి ఇసుకను స్వాధీనం చేసుకున్న పరుచుకొని మంథని తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో నిల్వ చేయడం జరిగిందని సుమారు 85 టన్నుల వరకు ఇసుక ఉంటుందని పేర్కొన్నారు. వేలానికి సంబంధించి పూర్తి బాధ్యత అధికారులకు ఉంటుదని ఆయన పేర్కొన్నారు

# అనారోగ్యంతో వ్యక్తి మృతి



**మంథని మార్చి 23( నినాదం న్యూస్):**
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రమేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అనారోగ్యంతో కొంతకాలం నుండి బాధపడుతుండగా కుటుంబ సభ్యులు గత రెండు రోజుల క్రితం గోదావరిఖనిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 2.30 సమయంలో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య స్వరూప, కుమార్తె సౌమ్య, కుమారుడు కుమార్ ఉన్నారు.ఇంటికి పెద్ద దిక్కు ను కోల్పోడంతో నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# లర్నింగ్ అల్లరి థీమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మా సీన్స్ అని అంశంపై వర్క్ షాప్



**అల్వాల్, మార్చి (నినాదం న్యూస్):**
ఎంఎల్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని ఎలక్ట్రిల్ఎలక్ట్రానిక్స్. ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో లర్నింగ్ ఆల్గరితమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మాశిన్స్ అనే అంశం పై వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌లు వి, జోషి మనోహర్ హెచ్ ఓ డి ఈ ఈ ఈ డిపార్ట్‌మెంట్స్ . రాహెల్ ఆన్ జాన్సన్. , ప్రెసిడెన్సీ యూనివర్సిటీ, బెంగుళూరు నుండి రీసెర్చ్ అసోసియేట్. తెలంగాణలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి పాల్గొనేవారు. ఈ వర్క్‌షాప్‌కు పాల్గొన్నారు. ఎలక్ట్రికల్ మెషీన్ల వేగాన్ని నియంత్రించడానికి పైథాన్ ద్వారా మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఎలా వర్తింపజేయాలో నేర్చుకున్నారు. కళాశాల ఛైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. దిలీప్ కుమార్, ప్రొఫెసర్ ఎ. సుధాకర్, విభాగాధిపతి, ఇఇఇ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొని విజయంతము చేసినందుకు కాలేజ్ అభినందనలు తెలిపారు


# కొనసాగుతున్న పోషణమాస పక్షోత్సవాలు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 23 (నినాదం న్యూస్):**
6వ పోషణ పక్షోత్సవాలలో బాగంగా శనివారం బెల్లంపల్లి మండలంలోని బెల్లంపల్లి 4వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు.పోషణ పక్వాడ కార్యక్రమాలు ఈనెల 9నుండి 23వరకు నిర్విరామంగా కొనసాగాయని అందులో సూపర్వైజర్ ఎల్ జ్యోతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు 6నెలలు నిండిన చిన్నారులకు7వ నెల నుండి ఆదనపు ఆహారం తినిపించాలని పలువురు స్థానిక బాలింతలకు సూచించారు.గర్బిణీ స్త్రీలు టిటి టీకాలు 2డోసులు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు.అదేవిధంగా బాలింతలు,గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం,జాగ్రత్తలు వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు తల్లులు,పిల్లలు,గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఆత్రం మహేందర్

**బోథ్, మార్చి 23(నినాదం న్యూస్):**



తుదుందెబ్బ ఇచోడా మండలనాయకులు ఆత్రం మహేందర్ కాంగ్రెస్ పార్టీ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో శని వారం కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి ఆయన్ను ఆహ్వానిం చారు. ఈసందర్భంగా అయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఆదివాసీ లు ఐక్యత చాటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నే గ్లేపించేలా తనవంతు కృషి చేస్తా అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్లమెంట్ ఆశవాహ అభ్యర్థి ఆత్రం మహేందర్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**-సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరావు**



**పాలేరు మార్చి 23(నినాదం న్యూస్):** విప్లవ కెరటం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బొడ్డు మధు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నేటి యువత గంజాయి మద్యం, పొగాకు ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడి విలువైన తమ జీవితా లను అర్థాంతరంగా ముగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో యువశక్తి అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. అటువంటి ఆయుధం లాంటి యువత మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో విజయాలు సాధించాలన్నారు. నిత్యం అధ్యయనం అనేది విద్యార్థి, యువతను సరైన మార్గంలో నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, మందడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, తెల్లమేకల శేషుబాబు, దండా సూర్యనారాయణ, చింతలపాటి భాస్కర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రాసాల నవీన్, ఎలమద్ది లెనిన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలి



**పరకాల మార్చి 23 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రకటించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కాకుండా ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని పిఆర్టియు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించడం శు భసూచకమని ఈ డీఎస్సీ పరీక్షకు ముందే టెట్ నిర్వహించాలని నిర్ణయించి షెడ్యూల్ను ప్రకటించింది. ఈ టెట్ నిర్వహణపై ఉపాధ్యాయుల్లో అసంతృప్తి ఉన్నదన్నారు. 2010 తర్వాత ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఖచ్చితంగా టెట్ పాసై ఉండాలని నిబంధన తీసుకొచ్చిన విషయం తెలిసిందే. టెట్ సర్టిఫికెట్ ఉంటేనే వారికి పదోన్నతులు కల్పించనున్నారని రాష్ట్రంలో చాలామంది ఉపాధ్యాయులకు టెట్ సర్టిఫికెట్ లేదని, దాంతో వారికి పదోన్నతులు నిలిపివేశారని ఇలాంటి ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా టెట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణులు పొందిన ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ తీసుకొచ్చినటువంటి ఈ టెట్ నిబంధనలను ఉపాధ్యాయుల కోసం నిబంధనలు సడలించేలా లేదా ప్రత్యేకంగా టెట్ నిర్వహించే విధంగా, లేదా 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అచ్చ సుదర్శన్ అన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ ఎంపీడీవో ఆంజనేయులు



**పరకాల మార్చి 23 (నినాదం న్యూస్) :**
పరకాల పట్టణ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఆర్.యం.ఒ డాక్టర్ బాలకృష్ణ అందరు డాక్టర్ లను పరిచయం చేస్తూ అన్ని విభాగాలను చూపుతూ వివరించడం జరిగింది .మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు రోగులను వైద్యులు నర్సులు వైద్య సేవల గురించి అడుగగా సదుపాయాలు బాగున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాలకృష్ణ సేవలును అభినందించారు. పరకాల పరిసర ప్రాంతాలలో పేద ప్రజలు ఎక్కువగా ఉంటారని కాబట్టి డాక్టర్లు కానీ ఇతర సిబ్బంది కానీ రోగులకు సరియైన సేవలు అందించాలని సూచించారు.

## కత్తితో దాడిచేసిన వ్యక్తి అరెస్టు

**భీమదేవరపల్లి మార్చి23 (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో కత్తితో దాడి చేసిన వ్యక్తిని పోలీసులు శనివారం అరెస్టు చేసారు. ములుకనూరు ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల మేరకు ములుకనూరు గ్రామానికి చెందిన చిదురాల అర్జున్ అనే వ్యక్తిపై మండలంలోని వంగర గ్రామానికి చెందిన కమ్మగోని సాయి అనే వ్యక్తిని కత్తితో దాడిచేసాడు. బాధితుడు అర్జున్ పోలీసులకు పిర్యాదు చేయగా నిందితున్ని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. బాధితుడు అర్జున్ నిందితుడు సాయికి మధ్య డబ్బుల విషయంతో గొడవతోనే దాడి జరిగినట్లు తెలుస్తుంది.

## భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటానికి సిద్ధం కావాలి..

**పరకాల మార్చి 23 (నినాదం న్యూస్) :**



భారతీయుల హృదయాలను ఉత్తేజపరచిన విప్లవకారుడు భగత్ సింగ్ అని నక్క చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1931 మార్చి 23 నాడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ కు బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష అమలు చేసింది. నిరంతర అధ్యయనశీలురైన ఆ విప్లవకారుల భావాలు, వారి స్వీయ రచనలు, జైలు డైరీలు, సందేశాలు, వారి సమకాలీకులు వారి గురించి రాసిన స్మృతులు చదివితే మాత్రం సామ్రాజ్యవాద వలస పాలన అంతం కావడంతోనే వారి లక్ష్యం పూర్తికాలేదని విదితం చేస్తున్నాయి. అని తెలిపారుభగత్ సింగ్ మాటల్లోనే చెప్పాలంటే “ఈ పోరాటాలు మాతోనే ప్రారంభం కాలేదు, మాతోనే అంతం కావు,ఒక వ్యక్తిని వేరొక వ్యక్తి,ఒక జాతిని వేరొక జాతి దోచుకోవడానికి వీలులేని న్యాయసమ్మతమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ నిర్మించబడేవరకూ కొనసాగుతాయి. అంతేకాదు, సామ్రాజ్యవాద యుద్ధాల పీడనుండి మానవజాతి విముక్తి అయ్యే సామాజిక వ్యవస్థను నెలకొల్పడమే మా అంతిమ లక్ష్యం” అని విస్పష్టంగా తన రాజకీయ లక్ష్యాన్ని ప్రకటించాడు.భగత్ సింగ్ ఒక వీరుడిగా, ధైర్య సాహసాలకు, సమరశీలతకు మారుపేరుగా అందరికీ తెలుసు. అంతేకాదు అతనో గొప్ప నిరంతర అధ్యయనశీలి. గొప్ప ఆలోచనాపరుడు, పరిపక్వమైన సిద్ధాంత భావజాలం కలిగిన మేధోశక్తి వంతుడు అని అన్నారు. విప్లవం అంటే తప్పనిసరిగా రక్తపాతంతో కూడినదే కానవసరం లేదు. అది వ్యక్తిగత హింసావాదం కానేకాదు, బాంబులకు, పిస్టళ్లకు సంబంధించినది కాదనీ ఆనాడు దేశ ప్రజలకు వారి ఐక్యతకు భగత్ సింగ్ జీవితం ఒక నిదర్శన మని, ఆయన ఆశయాలు కొనసాగించడమే, నిజమైన నివాళని అన్నారు.

## భారీ గంజాయితో పట్టుబడ్డ యువకుడు



**మల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):**
వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా శనివారం ఉదయం రేగుంట గ్రామానికి చెందిన రావులకారి నితిన్ తండ్రి వీరోజి అలియాస్ వినోద్ 21.సం రేగుంట నుండి మల్లాపూర్ వస్తుండగా అనుమానస్పదంగా కనిపించడంతో అట్టి వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద దాదాపుగా నాలుగు కిలోల గంజాయి దొరికిందని మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్



**మునగాల,మార్చి 23 (నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంటు ఎన్నికలుఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల విషయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీసులతో మునగాల మండలంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మునగాల మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన నరసింహుల గూడెం, కలకోవ, జగన్నాధపురం, నారాయణగూడెంలలో మునగాల సిఐ డి. రామకృష్ణారెడ్డి, ఎస్.ఐ బి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ఎన్నికల దృష్ట్యా మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలకు భద్రతపై భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు.

## భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి



**కేసముద్రం మార్చి 23 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం జ్యోతిరావు పూలే ఏరియాలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. వారి యొక్క చిత్రపటానికి ఎం సిపిఐ (యు) పార్టీ మండల కార్యదర్శి ఎస్కే సలీం బీసీ జాక్ మండల కో కన్వీనర్ సామల నరసయ్య లు పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారిని ఉద్దేశించి ఎం సిపిఐ (యు)పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని తరిమికొట్టడానికి వారు సమావేశం జరుపుకుంటున్న పార్లమెంటులో బాంబు విసిరి భయకంపితుల్ని చేసిన దీశాలురు అని ఆయన అన్నారు. వారిని 1931 మార్చి 23న ఉరి తీయబడ్డారు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారి ఆశయాల కోసం వారి పోరాటాలను ఆదర్శంగా తీసుకొని సబ్బండ వర్గాల ప్రజానీకం గొంతెత్తి హక్కుల కొరకు పోరాడాలని ఆయన అన్నారు. ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐసిటియు నుండి సముద్రాల మల్లయ్య గంద్రకోటి యాకన్న ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చా నాయక్ మండల నాయకులు దయ్యాల కుమార్ ఏ ఐ ఎఫ్ డి వై నుండి ధరావత్ రమేష్ బీసీ జాక్ మండల కన్వీనర్ కొలిపాక వెంకన్న అదేవిధంగా ఐలయ్య రవి రాజు సత్తి కేవ్లా చిట్ల సాంబ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.